# అల్లరి

ALLARI



## పొడుపు కథలు

- నీటిలో ఉంటే ఎగిసి పడుతాను.
నేల మీదికి రాగానే కూలపడుతాను?
**- కెరటం.**
- ఎన్ని వంకలున్నా.. ఆగకుండా పరుగులు తీస్తాను? **- నది**
- రాజుగారి తోటలో నిత్యం పూసే పూలు!
చూసే వారే కానీ.. కోసేవారు లేరు?
**- నక్షత్రాలు**

## పెద్దల మాట

కష్టపడి పని చేసేవారికే విశ్రాంతిలోని ఆనందం తెలుస్తుంది.
**- మహాత్మా గాంధీ.**



## దారి చూపండి




**కింద ఉన్న పిల్లలు..**
**వారి స్కూల్‌కు చేరే దారి చూపండి.**

# దేవుని సాయిజ్యం

...✍ పత్తిపాక మోహన్

బెంగాలీ కథ

**గోపాల్** కొత్తగ ఇల్లు గట్టుకుంటండు. కూలోళ్లకు ఇయ్యనీకి పైసలు అవుసరం బడ్డయి. ఈని గొరించి తెల్సాయె! ఎవ్వలు గూడ బుడ్డ కొత్త ఇయ్యలేదు. అప్పటికి ఆపేరు మీద, ఈ పేరు మీద రాజుతాన మస్తుగనే వట్టిచ్చిండు గోపాల్. ఈపారి గూడ అడుగుతె ఇయ్యడని దెల్సు! కొడుకును విల్శి.. ''నువ్వు రాజు తానకు వొయ్యి.. 'రాత్రి మా నాయినకు దేవుని సాయిజ్యం అయ్యింది!' అంట జెప్పు. పైసలిస్తడు. దీస్కరా!'' అంట అన్నడు. అయ్య శేరైతే.. కొడుకు సవ్వశేరు. అయ్య చెప్పినట్లే వొయ్యి.. ''రాజా! మా నాయినకు రాత్రి దేవుని సాయిజ్యం దొరికింది'' అంట జెప్పిండు. సచ్చిపోతే దేవుని సాయిజ్యం బొందుతరని అంటరు. ఆ ముచ్చటిని రాజు మస్తు బాధవడ్డడు. ''నేను అప్పటికి అచ్చి సూత్తగనీ.. ఖర్సులకు రెండు వేల రుపాలుంచు!'' అంట దివాన్‌కు జెప్పి, పైసలు ఇప్పిచ్చిండు. దినాలప్పుడు ఇంకో ఐదువేలు ఇయ్యిమని జెప్పిండు. బువ్వటాళ్లకు గోపాల్ సచ్చిపోలేదని, పైసల కోసం గిదంత జేశిండని ఎరుకైంది రాజుకు. సిపాయిలను వంపి.. గోపాల్‌ను కచేరికి విలిపిచ్చి కట్టేయించిండు. అవద్దాలు జెప్పి అయ్య కొడుకులిద్దరు మోసం జేశినందుకు గోపాల్‌ను పాణాల తోనే పాతిపెట్టుమని హుకుం జేశిండు. గోపాల్ పని ఒడిశిందని అందరు అనుకోవట్టిండ్రు. కని గోపాల్ మాత్రం సుకూన్‌గ నిల్సున్నడు. అది జూశిన రాజకు ఇంకింత కోపమచ్చింది. ఇయ్యరమయ్యర తిట్టిండు. గోపాల్ మెల్లగ జేబులకెల్లి దేవుని బొమ్మ దీశిండు. ''రాజా! నీను అవద్దాలు జెప్పలేదు. నిన్న రాత్రి మంత్రి పూరీవొయ్యి అచ్చిండు. నాకు దేవుని బొమ్మ దెచ్చి ఇచ్చిండు. నా కొడుకు మీతోని గా మచ్చట్నే జెప్పిండు. నాకు దేవుని సాయిజ్యం దొరికిందని. మీరంత నేను సచ్చిపేయిన్నని అనుకున్నరు. కావాల్నంటె మంత్రిని అడుగుండ్రి!'' అంట అన్నడు. పక్కన్నే ఉన్న మంత్రి.. ''అవ్ అవ్!'' అంట తల్కాయ ఊపిండు. గోపాల్ ఇకమతులకు అక్కడున్న అందరూ నవ్వుకున్నరు.



## మీకు తెలుసా?

**పసిఫిక్** మహాసముద్రంలో ఉండే తాహితి దీవిలో విచిత్రమైన ఆరెంజ్ పండ్లు కనిపిస్తాయి. ఇవి చూసేందుకు నిమ్మకాయ సైజులోనే ఉన్నా.. నారింజ రంగులో మెరిసిపోతుంటాయి. తింటే మాత్రం.. అచ్చం పైనాపిల్ రుచిని తలపిస్తాయి.



## టంగ్ ట్విస్టర్స్



Near an ear, a nearer ear,
a nearly eerie ear

## జతచేయండి



**కింద బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

## పద్యం - భావం

**ఆకొన్నకూడె యమృతము**
**తాగొంకక నిచ్చువాడె దాత ధరిత్రిన్**
**సోకోర్చువాడె మనుజుడు**
**తేకువ గలవాడె వంశతిలకుడు సుమతీ!**

**భావం :** బాగా ఆకలివేసినప్పుడు తిన్న అన్నమే అమృతం. అది చాలా రుచిగా ఉంటుంది. ఎవరైనా దానం కోరితే విసుక్కోకుండా దానం చేసేవాడే నిజమైన దాతృత్వం కలిగినవాడు. అలాగే ఎప్పుడైనా కష్టాలు కలిగితే వాటిని ఓర్చుకోగలవాడే నిజమైన మానవుడు. ధైర్యం ఉన్నవాడే వంశానికి మంచి పేరు తేగలుగుతాడు.